నమ్మించి రూ. 3 లక్షలు చోరీ

- వృద్ధురాలి డబ్బు దోచుకున్న ఆగంతకుడు
- బ్యాంకు నుంచి డ్రా చేసుకొని వస్తుండగా ఘటన

విచారణ చేపట్టిన పోలీసులు

వర్ధన్నపేట, ఏప్రిల్ 2: వృద్ధురాలి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఓ ఆగంతకుడు రూ. 3 లక్షలు కాజేసిన ఘటన మండలకేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. పట్టణంలోని ఫిరంగిగడ్డకు చెందిన నందనం భారతమ్మ(60) తన పింఛన్ డబ్బులతోపాటు తన ఖాతాలో ఉన్న డబ్బులను డ్రా చేసుకునేందుకు బస్టాండ్ వద్ద ఉన్న ఎస్‌బీఐ బ్రాంచ్‌కు వచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పని చేసిన భారతమ్మ బ్యాంకు ఖాతాలో నుంచి రూ. 3 లక్షలు డ్రా చేసుకుంది. వాటిని బ్యాగులో వేసుకొని తిరిగి ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్ వద్ద నిలబడింది. అప్పటికే భారతమ్మను గమనిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి ఆమెను తన మోపెడ్‌పై ఎక్కించుకొని ఇంటి వద్ద దింపుతానని చెప్పాడు. దీంతో భారతమ్మ అతడిని నమ్మి బైక్ ఎక్కింది. ఆగంతకుడు ఫిరంగిగడ్డకు వెళ్తున్న క్రమంలో ఎవరూ లేని ప్రాంతంలో ఆమె చేతిలో ఉన్న డబ్బుల సంచిని లాక్కొని జఫర్‌గఢ్ వైపు వెళ్లిపోయాడు. బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు ఆమె వద్దకు వచ్చారు. వారికి విషయం చెప్పి బోరున విలపించింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై చందర్‌రావు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

మేయర్ గుండు సుధారాణి

ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలిస్తున్న మేయర్

వరంగల్, ఏప్రిల్ 2: వేసవిలో నగర ప్రజలకు తాగునీటికి ఇబ్బంది కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్, ధర్మసాగర్ వెయ్యి డయా పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే వాల్వ్‌ను కడిపికొండ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాంపూర్, ఖిలా వరంగల్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు వస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే సమస్యను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు వృథా కాకుండా వెంటనే లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఈఈలు శ్రీనివాస్, రవికుమార్, సంతోష్‌బాబు, మహేందర్, మాధవీలత, డీఈలు సారంగం, కార్తీక్‌రెడ్డి, ఏఈలు రామన్న, ముజామిల్, మేనక, హబీబ్ ఉన్నారు.

కేఎంసీ, ఎంజీఎంలో రక్తదాన శిబిరాలు

సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారి

వరంగల్‌చౌస్తా, ఏప్రిల్ 2: కాకతీయ మెడికల్ కళాశాల, ఎంజీఎం బ్లడ్ బ్యాంకుల్లో బుధవారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కేఎంసీ 2019 బ్యాచ్ విద్యార్థుల విద్యాభ్యాసం ముగియడంతో వారం రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎంజీఎం బ్లడ్ బ్యాంకుకు సుమారు 40 యూనిట్ల రక్తాన్ని అందించారు. వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధి పాస్టర్ కిమ్ జో పర్యవేక్షణలో ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్ సిబ్బంది, వరల్డ్ మిషన్ సొసైటీ ప్రతినిధులు, కాకతీయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

మహిళలకు శుభవార్త
★ శ్రీ శైలి బ్యూటీ పార్లర్‌లో ఫ్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికెట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహిందీ 5 వేలకే With సర్టిఫికెట్‌తో నేర్పబడును. సెల్: 9989060668
NTW-336920

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

యువకుడిని కొట్టి చంపిన 8 మంది అరెస్ట్

- పరారీలో మరొకరు
- ఆటో, రెండు బైకులు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ తిరుపతి

నిందితుల అరెస్ట్ చూపుతున్న మామునూరు ఏసీపీ తిరుపతి

సంగెం, ఏప్రిల్ 2: గవిచర్ల గుండ బ్రహ్మయ్య జాతరలో యువకుడిని కొట్టి చంపిన కేసులో ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు మామునూరు ఏసీపీ తిరుపతి తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత నెల 30న రాత్రి సంగెం మండలంలోని కుంటపల్లికి చెందిన చిర్ర బన్ని(21) అతడి స్నేహితులతో కలిసి గవిచర్లలోని గుండ బ్రహ్మయ్య జాతరకు వెళ్లాడు. దైవదర్శనం అనంతరం రాంచంద్రాపురం రోడ్డులో చిర్ర బన్ని సిగరెట్ తాగుతున్నాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న గవిచర్లకు చెందిన వేల్పుల సిద్దూ సిగరెట్ పొగవస్తున్నదని, దూరంగా వెళ్లి తాగాలని బన్నికి చెప్పడంతో ఇద్దరి మధ్య మాటామాట పెరిగి గొడవకు దారితీసింది. ఈ క్రమంలో సిద్దూ మేనమామలు వచ్చి బన్నిని విచక్షణా రహితంగా కొట్టి చంపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం పర్వతగిరి మండలం శ్రీనగర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న మామిడితోటలో 8 మందిని అరెస్ట్ చేశారు. ఇందులో గుండేటి రాజు కుమారుడు కార్తీక్ పరారీలో ఉన్నాడు. అరెస్టయిన వారిలో సంగెం మండల కేంద్రానికి చెందిన గుండేటి సునీల్, గుండేటి మహేందర్, వేల్పుల సిద్దూ, గుండేటి కొమ్మాలు, గుండేటి రాజు, మెట్టుపెల్లి భరత్, గుండేటి రాజ్‌కుమార్, మెట్టుపెల్లి చిన్న భరత్ ఉన్నారు. వీరిని రిమాండ్‌కు తరలించామని, కార్తీక్ కోసం గాలిస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు. నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు, రెండు బైకులు, ఆటోను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు చెప్పారు. నిందితులను రెండు రోజుల్లోనే పట్టుకున్న పర్వతగిరి సీఐ రాజగోపాల్, సంగెం ఎస్సై ఎల్.నరేశ్, సిబ్బందిని ఏసీపీ తిరుపతి ఈ సందర్భంగా అభినందించారు.

నర్సంపేట: రాజు మృతదేహానికి పూలమాల వేస్తున్న పెద్ది

మాజీ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

నర్సంపేట, ఏప్రిల్ 2: పట్టణంలోని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ వేల్పుగొండ పద్మ భర్త, బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు వేల్పుగొండ రాజు హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. రాజు మృతదేహాన్ని స్వగృహానికి తీసుకురాగా.. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నల్లా మనోహర్‌రెడ్డి మామ, రిటైర్డ్ టీచర్ మల్లాడి శ్యామ్‌సుందర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాలను పరామర్శించారు. సర్వాపురం 4వ వార్డు వడ్డెరకాలనీ పెద్ద మనిషి రాపోలు వెంకటస్వామి గుండెపోటుతో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని పెద్ది పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


సుభద్రాదేవికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా, ఎర్రబెల్లి

సుభద్రాదేవి కుటుంబానికి పరామర్శ

పర్వతగిరి, ఏప్రిల్ 2: మాజీ ఎర్రబెల్లి దయాకర్‌రావు మేనత్త, వరంగల్ ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు తల్లి సుభద్రాదేవి ఇటీవల మరణించింది. బుధవారం ఏనుగల్లుకు చేరుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సుభద్రాదేవి చిత్రపటానికి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ సర్పంచ్ భాస్కర్‌రావు, జనగామ జిల్లా నాయకుడు గాంధీనాయక్ ఉన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సమావేశం

సంగెం, ఏప్రిల్ 2: మండలంలోని కాపులకనపర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్లు ఏడీఈ నరసింహారావు తెలిపారు. నెలవారీ బిల్లులు, లైన్లలో లో వోల్టేజీ సమస్య పరిష్కారం కోసం రేపు ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామని, సంగెం, గీసుగొండ మండలాల వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

గిర్మాజీపేట, ఏప్రిల్ 2: జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు సోషల్ పరీక్షకు 9,237 మంది విద్యార్థులకు 9,221 మంది హాజరు కాగా, 16 మంది గైర్హాజరైనట్లు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ తెలిపారు.

మైనార్టీలు దరఖాస్తు చేసుకోవాలి

గిర్మాజీపేట, ఏప్రిల్ 2: జిల్లాలో అర్హులైన మైనార్టీలు రాజీవ్ యువ వికాస పథకానికి ఈ నెల 14లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి టీ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు https:// tgobmmsnew.cgg.gov.inలో వివరాలు నమోదు చేసుకొని హార్డ్‌కాపీని గ్రామీణ ప్రాంతాల్లో నివ సించేవారు ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల్లో నివసిం చేవారు మున్సిపల్, కమిషనర్, జోనల్ కార్యాలయంలో అందించా లని సూచించారు. వివరాలకు 9398860995, 7993357106 హెల్ప్‌లైన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

లారీ అసోసియేషన్‌లో రెండు వర్గాల మధ్య గొడవ

గీసుగొండ, ఏప్రిల్ 2: వరంగల్ హోల్‌సేల్ కాంప్లెక్స్ పక్కన ఏర్పాటు చేసుకున్న లారీ అసోసియేషన్ రెండు వర్గాలుగా విడిపోయి గొడవ పడింది. ఒక వర్గం ఎరువుల బస్తాలతో వెళ్తున్న లారీలను అన్‌లోడ్ చేయకుండా బుధవారం అడ్డుకున్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై ప్రశాంత్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని ఏమైనా సందేహాలు ఉంటే మామునూరు ఏసీపీతో మాట్లాడుకోవాలని సూచించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

బల్దియాకు 13 మంది టీపీబీవోలు

వరంగల్, ఏప్రిల్ 2: బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగానికి కొత్తగా 13 మంది టీపీబీవోలు వచ్చారు. వారిలో ఇప్పటి వరకు 8 మంది జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. కొంతకాలంగా సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఒక్కసారిగా 13 మందికి పోస్టింగ్‌లు ఇచ్చారు. జాయినింగ్ రిపోర్టులు ఇచ్చిన వారు మొన్నటి వరకు ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ల్లో విధులు నిర్వర్తించారు. వీరికి రెండు మూడు రోజుల్లో డివిజన్లను కేటాయించనున్నారు. సిబ్బంది కొరతతో ఒక్కో టీపీబీబోలకు నాలుగు, ఐదు డివిజన్లను కేటాయించారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

రాయపర్తి, ఏప్రిల్ 2: మండలకేంద్రంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ పెద్ది రవళీరెడ్డి తెలిపారు. కొండూరు రోడ్డులోని విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి 15,862 దరఖాస్తులు

గిర్మాజీపేట, ఏప్రిల్ 2: జిల్లావ్యాప్తంగా బుధవారం వరకు రాజీవ్ యువ వికాస పథకానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ విభాగాల నుంచి 15,862 దరఖాస్తులు రిజిస్ట్రేషన్ అయినట్లు సంబంధిత శాఖల అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ విభాగంలో 3881, బీసీ- 8547, ఎస్టీ-2274, మైనార్టీ-1137, క్రిస్టియన్ మైనార్టీ విభాగం నుంచి 23 మంది అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

సమ్మర్ కోచింగ్ నిర్వహణకు దరఖాస్తులు

కాశీబుగ్గ, ఏప్రిల్ 2: జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు ఆసక్తి కలిగిన పీడీలు, పీఈటీలు, జాతీయ సీనియర్ క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి సత్యవాణి ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసే వారు తమ పూర్తి వివరాలతోపాటు క్రీడా సర్టిఫికెట్లను జత పర్చాలని సూచించారు. వివరాలకు 7702155096లో సంప్రదించాలని సూచించారు.

చెత్త డంపింగ్ సమస్యకు త్వరలో పరిష్కారం

- హైదరాబాద్ తరహాలో అమలుకు యోచన
- జవహర్‌నగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్

విద్యుత్, గ్యాస్ తయారీని పరిశీలిస్తున్న కలెక్టర్లు, కమిషనర్

వరంగల్, ఏప్రిల్ 2: గ్రేటర్ వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి డంపింగ్ యార్డు సమస్యపై దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ డంపింగ్ యార్డును పరిశీలించారు. జీడబ్ల్యూఎంసీలో ఘన వ్యర్థాల నిర్వహణకు అవలంబిస్తున్న పద్ధతులతోపాటు చెత్త నుంచి విద్యుత్, గ్యాస్ ఉత్పత్తి, చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను పరిశీలించారు. వహర్‌నగర్ డంపింగ్ యార్డులో రోజూ వచ్చే వెయ్యి మెట్రిక్ టన్నుల చెత్తశుద్ధికి అవలంబిస్తున్న పద్ధతులు, వ్యర్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తుల తయారీని రాంకీ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్లు, కమిషనర్‌కు వివరించారు.

రేపు రాంపూర్ గ్రామానికి రాంకీ బృందం

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాంపూర్‌లో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డును శుక్రవారం రాంకీ సంస్థ ప్రతినిధులు బృందం పరిశీలించనుంది. యార్డుకు రోజూ వస్తున్న చెత్త నిర్వహణను పరిశీలించనున్నారు.

చెత్త నుంచి విద్యుత్ తయారీ అద్భుతం..

చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడం అద్భుతమని కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద అన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్, గ్యాస్ తయారు చేస్తున్న విధానాన్ని వారు తెలుసుకున్నారు. ఇదే తరహాలో వరంగల్‌లో అమలు చేస్తామన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల గడువు పెంపు

వరంగల్, ఏప్రిల్ 2: ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు శుభవార్త అందించింది. ఎల్ఆర్ఎస్ ఫీజుల్లో 25 శాతం రాయితీ గడువు మార్చి 31తో ముగిసింది. ఈ క్రమంలో గడువును మరో నెల రోజులపాటు పొడిగిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 రాయితీ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. గడువు పొడిగించడంతో బల్దియాకు కాసుల పంట పండనుంది. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో లక్షకు పైగా దరఖాస్తులు వచ్చాయి. అందులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, ప్రభుత్వ భూములు, ఇప్పటికే భవనాల నిర్మాణాలు జరిగినవి పోను సుమారు 65 వేల మందికి ఫీజు ఇంటిమేషన్ లెటర్లు పంపించారు. మార్చి 31 గడువు ముగిసే నాటికి కార్పొరేషన్‌కు రూ. 94 కోట్ల ఆదాయం వచ్చింది. మరో నెల రోజుల గడువు పెంచడంతో రూ. 500 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఆస్తి పన్నులో 5 శాతం రాయితీ

ఆస్తి పన్ను చెల్లింపులపై ప్రభుత్వ 2025-25 ఆర్థిక సంవత్సరానికి 5 శాతం రాయితీ ప్రకటించింది. ఈ మేరకు సీడీఎంఏ టీకే శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. ఆస్తి పన్ను వసూళ్లలో పురోగతి సాధించాలనే ఉద్దేశంతో ఈ నెల 30 వరకు చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5 శాతం రాయితీ ప్రకటించారు.

సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవాలి

సంగెం: మొండ్రాయిలో పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట/సంగెం/పర్వతగిరి/ఖానాపురం/దుగ్గొండి/చెన్నారావుపేట/గీసుగొండ/నల్లబెల్లి/కరీమాబాద్, ఏప్రిల్ 2: సన్న బియ్యం పథకాన్ని అర్హులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణం అంగడి సెంటర్ రేషన్‌షాపు నంబర్-4లో సన్న బియ్యం పంపిణీని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. అలాగే, సంగెం మండలంలోని గవిచర్ల, మొండ్రాయి, పల్లార్‌గూడ గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని రేవూరి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే నాగరాజు పర్వతగిరి మండలంలోని రోళ్లకల్ గ్రామం, వరంగల్ 43, 44వ డివిజన్లలో ప్రారంభించారు. ఖానాపురం మండలంలోని ధర్మారావుపేటలో ఆర్డీవో ఉమారాణి, దుగ్గొండి మండలకేంద్రం, చెన్నారావుపేట మండలంలోని లింగాపురం, నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం, నల్లబెల్లి, శనిగరం, బోల్లోనిపల్లెలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ఆర్డీవోతో కలిసి పథకాన్ని ప్రారంభించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

ఎస్సారెస్పీ కాల్వలో వృద్ధుడి గల్లంతు

వర్ధన్నపేట, ఏప్రిల్ 2: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఇల్లందలో బుధవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామ సమీపంలోని పాల కేంద్రం వద్ద నివాసముంటున్న హరీశ్(30) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన అతడు మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. హరీశ్ అంత్యక్రియలకు కూడా ఇబ్బందిగా ఉండడంతో గ్రామానికి చెందిన పలువురు విరాళాలు వేసుకొని అంత్యక్రియలు పూర్తిగా చేశారు. తండ్రి అకాల మరణంతో ఆయన ముగ్గురు పిల్లల రోదనలు మిన్నంటాయి. అలాగే, ఇల్లంద శివారులోని ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కాల్వలో ఒకరు గల్లంతయ్యారు. గ్రామానికి చెందిన మునుకుంట్ల సదానందం(62) సైకిల్, చెప్పులు కెనాల్ బ్రిడ్జిపై కనిపించాయి. కానీ, అక్కడ సదానందం లేకపోవడంతో స్థానికులకు అనుమానం వచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కాల్వలో నీరు ప్రవహిస్తుండడంతో సదానందం కాల్వలో కొట్టుకుపోయి ఉంటాడని భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఒంటరి తనంతో మరొకరు..

నెక్కొండ: ఏడాది క్రితం భార్య చనిపోగా, ఒంటరితనం భరించలేక ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గొట్లకొండ శివారు సూర్యతండాలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. తండాకు చెందిన బానోత్ సక్రూ(67) భార్య ఏడాది క్రితం మృతి చెందింది. అప్పటి నుంచి అతడు ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మనోవేదనకు గురయ్యాడు. మనస్తాపంతో అతడు ఈ నెల 26న పురుగుల మందు తాగాడు. అతడి కొడుకులు సక్రూను ఎంజీఎం దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి పెద్ద కొడుకు బానోత్ సుమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రూప్-1లో రాహుల్‌కు ఉత్తమ ర్యాంక్

జనరల్ ర్యాంకింగ్‌లో 555, మల్టీజోన్ ఎస్సీ కేటగిరీలో 23వ ర్యాంకు కైవసం

కరీమాబాద్, ఏప్రిల్ 2: గ్రూప్-1లో మామునూరుకు చెందిన గాలి రాహుల్ ఉత్తమ ర్యాంకు సాధించాడు. జనరల్ ర్యాంకింగ్‌లో 555, మల్టీజోన్ ఎస్సీ కేటగిరీలో 23వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. 2023-24లో టీజీపీఎస్సీ నిర్వహించిన పరీక్షలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా ఎంపికై ప్రస్తుతం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. పేదరికంలో పుట్టిన రాహుల్ తండ్రి రవి పెట్రోల్ బంకులో, వాచ్‌మెన్‌గా సైతం పని చేశాడు. తన తండ్రి వాచ్‌మెన్‌గా పని చేసిన ఉస్మానియా యూనివర్సిటీలో లా చదివి గ్రూప్-1 ఉద్యోగం సాధించడం సంతోషంగా ఉందని రాహుల్ అన్నారు. తన ప్రిపరేషన్‌కు అన్నయ్య సహకారం మరువలేనిదన్నారు. తన విజయం వెనక తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ పాత్ర ఎంతో ఉందన్నారు.

'హెచ్‌సీయూ భూములను అమ్మొద్దు'

కరీమాబాద్/వర్ధన్నపేట, ఏప్రిల్ 2: హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య ఒక ప్రకటనలో కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ నాయకులు, విద్యార్థుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను ఆపాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని విరమించుకోలేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. అలాగే, సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆలోచనను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు. భూముల అమ్మకాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులపై ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించడం విడ్డూరంగా ఉందన్నారు.

మట్టి తింటూ నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

దివ్యాంగులకు నిధులు కేటాయించాలి

మట్టి తింటూ నిరసన తెలిపిన దివ్యాంగులు

వర్ధన్నపేట, ఏప్రిల్ 2: తెలంగాణలోని దివ్యాంగుల సంక్షేమానిక